జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఆగస్టు 11, 2026 పేజీలు :4







# కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు

- కాలువలకు సాగునీరు విడుదల చేసిన మంత్రి
- 29,820 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- పాన్‌గల్,వీపనగండ్ల మండలాల రైతులకు ప్రయోజనం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)** కొల్లాపూర్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్యాకేజీ-27 లో రెండు మోటార్లను పర్యాటక, సాంస్కృతిక,పురావస్తు,ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం స్విచ్ ఆన్ చేసి కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్యాకేజీ-27 పరిధిలోని 29,820 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది పాన్‌గల్,వీపనగండ్ల మండలాల్లోని వేలాది మంది రైతులకు ప్రయోజనం చేకూరి రైతులు సకాలంలో పంటల సాగు చేసుకునేందుకు అవసరమైన సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ప్యాకేజీ- 27 పరిధిలోని 29,820 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టామన్నారు.రాజీవ్‌భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరందించి వ్యవసాయాన్నిబలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి లభ్యతతో

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రూ.33.03 లక్షల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

లంచం ఇవ్వొద్దు.. నేరుగా దరఖాస్తు చేసుకోండి: మంత్రి జూపల్లి



# ధీన స్థితిలో ఆదివాసీలు

## 40 ఏళ్ళకే ముగిస్తున్న జీవితం!



నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి) మనిషి ఆయుష్షు వందేళ్ళని ఉంటుందని అంచనా వేసినా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని అమ్రాబాద్ నల్లమల అడవుల్లో నివసించే చెంచు జాతి తమ ఆయుష్షు మాత్రం కేవలం 40 ఏళ్లకే పరిమితం అవుతుందని వారు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.కాలంతో పాటు మానవ జనాభా గణనీయంగా అభివృద్ధి చెందుతుంటే నల్లమల్ల అడవి

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరిపి న్యాయం చేయాలి

మంత్రి జూపల్లి,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

డాక్టర్ ప్రియాంక హత్య కేసులో నిందితులకు కఠిన శిక్ష పడాలి

**ఐజ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** డాక్టర్ ప్రియాంక అంతిమయాత్రలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన అంతిమయాత్రలో



## ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరిపి

# న్యాయం చేయాలి

వారు పాల్గొని,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో జరిగిన డాక్టర్ ప్రియాంక ఘటన అత్యంత దుర్మార్గమైనదని,మానవత్వానికే మచ్చ తెచ్చేలా ఉందని అన్నారు.ఇది ప్రమాదం కాదని,ప్రణాళికాబద్ధంగా జరిగిన హత్యగా కనిపిస్తోందని పేర్కొన్నారు.ఘటనకు కారణమైన నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని శిక్ష పడేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కూడా మాట్లాడినట్లు మంత్రి తెలిపారు.బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అంత్యక్రియలు పూర్తయిన అనంతరం మరోసారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రభుత్వం తరఫున పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారణ జరపాలన్నారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ ప్రియాంక హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి,నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.కేసు విచారణను నెలల తరబడి సాగదీయకుండా 2--3 నెలల్లోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని అన్నారు.మహిళల భద్రతకు భరోసా కల్పించేలా చట్టాల్లో మార్పులు తీసుకురావడంతో పాటు కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. డాక్టర్ ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్,రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి,గడ్డం కృష్ణారెడ్డి,బండ్ల రాజశేఖర్‌రెడ్డి,రమేష్‌నాయుడు,విక్రమ్‌సింహారెడ్డి,పీపీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్,మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి,కౌన్సిలర్లు గోవిందు,రామలింగేశ్వర కాంప్లే,చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్లు తుమ్మల నరసింహులు యాదవ్,నాగిరెడ్డి,నరహరి శ్రీనివాసులు,ఇసాక్,నాయకులు గోవిందు,వంట భాస్కర్,సుదర్శన్,రిజ్వాన్,మోసిన్, మైలగడ్డ చంద్రశేఖర్,డి.వై.రామన్న,నాగేంద్ర యాదవ్,ధర్మనాయుడు,ప్రవీణ్, చంద్రశేఖర్‌రెడ్డి,వెంకటన్న,చిరు,కిట్టు,నాగార్జునతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణమ్మ పరవళ్లు.. రైతుల పొలాల్లో నీటి కరువు!

**సొంత మండల రైతుల సమస్యలు పట్టించుకోరా?**

**ఫేజ్--2 కాపర్ వైర్ చోరీపై చర్యలేవి?**

**ట్రాన్స్‌ఫార్మర్ హామీ మాటలకే పరిమితమా?**

**చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద జలదీక్షకు బీజేపీ హెచ్చరిక**

**చిన్నంబావి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ఫేజ్--1 పంప్‌హౌస్‌కు నీళ్లు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, వాస్తవ పరిస్థితుల్లో రైతులకు ఎంతమేర నీరు అందుతోందో నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఫేజ్--2 పంప్‌హౌస్‌లో కాపర్ వైర్ చోరీకి పాల్పడిన వారిని ఇప్పటివరకు పట్టుకోలేదని, తాను సందర్శించిన ప్రతిసారీ అధికారులను ప్రశ్నిస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని మల్లయ్య ఆరోపించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్న మాటలు కార్యరూపం దాల్చడం లేదన్నారు.ఫేజ్--1 పరిధిలో పెద్దమారూర్, చిన్నమారూర్ ప్రాంతాలకు కాలువ ద్వారా నీరు విడుదల చేస్తే కనీసం రెండు మోటార్లతో సుమారు 15 క్యూసెక్కుల నీరు అందే అవకాశం ఉందన్నారు. నాలుగు పెద్ద మోటార్లు పనిచేస్తే మరింత అధికంగా నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మాత్రం ఆ స్థాయిలో నీరు అందడం లేదని విమర్శించారు.

“200 క్యూసెక్కుల నీరు వెళ్లే కాలువకు 15 క్యూసెక్కుల నీరు కూడా సక్రమంగా అందడం లేదు. రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలి?” అని మల్లయ్య ప్రశ్నించారు.వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు బోర్లను కిరాయికి తీసుకుని ఎకరాకు సుమారు రూ.2 వేల వరకు ఖర్చు చేసి పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలువలకు నీరు వస్తే సాగునీటితో పాటు భూగర్భజలాలు మెరుగుపడి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని, అయినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.

జూరాల నీటిని విడుదల చేయాలి

కనీసం జూరాల నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తీసుకొచ్చి రైతులకు విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జూరాల నీరు కాలువల్లోకి వస్తే సాగునీరు, తాగునీటి సమస్యలకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని అన్నారు.అలాగే వెల్టూరు--గుందిమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ కమ్ బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఆ నీటిని చిన్నంబావి మండలంతో పాటు పరిసర



మండలాల రైతులకు కూడా ఉపయోగపడేలా చూడాలని కోరారు. సింగోటం నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు లింక్ ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

420 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను బీజేపీ నాయకులు ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.“420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు సకాలంలో సాగునీరు అందించే హామీని కూడా నెరవేర్చలేకపోయింది మంత్రి. సొంత మండలంలోనే రైతులు నీటి కోసం అల్లాడుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో చెప్పాలి” అని మల్లయ్య ప్రశ్నించారు.

జలదీక్షకు బీజేపీ హెచ్చరిక

రైతులకు తాగునీరు, సాగునీరు సకాలంలో అందించకపోతే చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద పెద్ద ఎత్తున జలదీక్ష కార్యక్రమం చేపడతామని కురువ చిన్న మల్లయ్య హెచ్చరించారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పంప్‌హౌస్‌లను పూర్తి సామర్థ్యంతో నడిపించి, జూరాల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు

రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని,కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు.నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా కాలువల నిర్వహణ, నీటి ప్రవాహాన్ని నిరంత పర్యవేక్షణ చేయాలన్నారు.

## ధీన స్థితిలో ఆదివాసీలు

ప్రాంతంలో మాత్రం ఆదివాసీల సంఖ్య క్రమంగా క్షీణిస్తూ అంతరించిపోయే దశకు చేరుకుందని,చెం

చులకు మెరుగైన జీవన విధానాన్ని ప్రభుత్వాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆది వాసిలు కోరుతున్నారు.

### లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి

## చెక్కులు పంపిణీ

**చిన్నంబావి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. పెంట్లవెల్లి మండలం గోపాలపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నంబావి,పెంట్లవెల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.33,03,828 విలువైన చెక్కులను అందజేశారు. ఒక్కో లబ్ధిదారుకు ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఎవరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. నేరుగా మండల అధికారులను సంప్రదించి, అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకం పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఆడబిడ్డ వివాహం సందర్భంగా పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం తహసీల్దార్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, రామన్‌గౌడ్, పెద్దమారూర్ సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### సోమశిలలో బోటింగ్ సేవలు పునః ప్రారంభం

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని కొల్లాపూర్ మండలం సోమశిల కృష్ణానదిలో పర్యాటకుల కోసం బోటింగ్ సేవలు ఆదివారం నుంచి పునః ప్రారంభమయ్యాయి.వేసవిలో నీటిమట్టం తగ్గడంతో నిలిచిపోయిన బోటింగ్ సేవలను ఇటీవల వరద జలాలు చేరడంతో జిల్లా పర్యాటక శాఖాధికారి నరసింహ బోటింగ్ సేవలు తిరిగి ప్రారంభించారు. బోటింగ్ కు వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని ఆయన సూచించారు.సేవలు తిరిగి ప్రారంభం కావడంతో పర్యాటకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయంలో 12న,భీమన అమావాస్య ప్రత్యేక పూజలు



**ధరూర్ ఆగస్టు 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 18వ,శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 12వ తేదీన భీమన (అత్రి) అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.అమావాస్య సందర్భంగా బుధవారం బ్రహ్మముహూర్తంలో శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృ తాభిషేకం,విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పుష్పాలంకరణ,తమలపాకుల పూజ,అష్టోత్తర నామావళి పూజలు,అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉత్తరాది మఠం,ఉడిపి పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాధీశ తీర్థ శ్రీపాదుల వారు,శ్రీ 1008 విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు ఉదయం 6 గంటలకు కృష్ణానది దండోదక స్నానం అనంతరం స్వామివారికి సంస్థాన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఉదయం 9 గంటలకు తులసీ పూజ, అర్చనలు,అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి రామాయణ ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ఆలయంలో పవమాన హోమం,నవగ్రహ హోమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.హోమాలు,ఇతర ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనదలచిన వారు 94408 07109,99592 51123,94499 34567,94407 70020 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.స్వామివారిని దర్శించుకునే ప్రతి భక్తుడికి పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం,తాగునీరు,అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం, మధ్యాహ్నం,రాత్రి మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ప్రాంతంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు కేశవాచార్యులు కోరారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

## బీజేపీ అసెంబ్లీ కో--కన్వీనర్ అన్వేష్

**చిన్నంభావి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**


చిన్నంభావి మండలంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఊరూరా నిర్వహించాలని కొల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ కో--కన్వీనర్ అన్వేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు.కొల్లాపూర్ బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు సూచన మేరకు చిన్నంభావి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా--తిరంగా యాత్ర' కార్యక్రమానికి అన్వేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బీజేపీ శ్రేణులతో కలిసి తిరంగా యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ.. జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి ప్రతీక అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని సూచించారు. 'హర్ ఘర్ తిరంగా' అంటే కేవలం ఇంటిపై జెండా ఎగురవేయడం మాత్రమే కాదని.. ప్రతి మనసులో దేశభక్తి, దేశంపై గౌరవం ఉండాలని అన్నారు.యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో యువత సాధించే విజయాలు దేశ ప్రగతికి



దోహదపడతాయని పేర్కొన్నారు. రాజకీయాలు, ప్రాంతాలు, భాషలు, కులాలు వేరైనా భారతదేశం మనందరినీ ఏకం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు గణేష్‌రెడ్డి, గోపినాయుడు, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నయ్య యాదవ్, కేతేపల్లి బీజేపీ వార్డు సభ్యుడు ఎజ్జు రాజేష్, నాయకులు భగవాన్, వెంకటన్న, మండ్ల గోపి, రామకృష్ణ, బాలయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికో ప్రియాంక తల్లిదండ్రులను పరామర్శించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

### -యువ వైద్యురాలు ప్రియాంక మృతికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) 10:** రాజమహేంద్రవరం హిట్ అండ్ రన్ ఘటనలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన మెడికో డాక్టర్ ప్రియాంకతల్లిదండ్రులను అలంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి గాంధీ ఆసుపత్రిలో పరామర్శించి.వారి కుటుంబానికి



తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అక్కడే ఉండి వైద్యులతో మాట్లాడి పోస్ట్ మార్టం చేయించి ప్రియాంక తండ్రి వెంకటేష్ కి అండగా నిలిచిన సంపత్ కుమార్.రాష్ట్ర ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం తరుపున ప్రియాంక కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి వాకిటి శ్రీహరి సంపత్ కుమార్ తెలిపారు.ప్రియాంక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ విషాద ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుని సేవలు అభినందనీయం

### కౌన్సిలర్ అస్మిత చంద్రకాంత్ రెడ్డి





**కల్వకుర్తి, ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ్య కార్మికుడు జోగు లక్ష్మయ్య సేవలు అభినందనీయమని కౌన్సిలర్ అస్మిత చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 15వ వార్డులో మున్సిపల్ కార్మికునికి కౌన్సిలర్ ఒక నెల జీతాన్ని బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులో పరిశుభ్యంపై పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న జోగు లక్ష్మయ్య ను గుర్తించి ఘనంగా సన్మానించారు.వార్డు సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసిన దర్శనయ్య

- ఎమ్మెల్యే వంశీకృష్ణ
- ఘనంగా గార్లపాటి దర్శనయ్య జన్మదిన వేడుకలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన మహా నాయకుడు గార్లపాటి దర్శనయ్య అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అచ్చంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి దర్శనయ్య జన్మదిన వేడుకలు అచ్చంపేట లోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని, దర్శనయ్య కి సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాలువ, పూలబోకే అందజేసి, దర్శనయ్యకి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సీనియర్ నాయకులు గార్లపాటి దర్శనయ్య సేవలను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ అప్ప శివ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు



# సేవా దృక్పథంతో యువత ముందుకు సాగాలి





## -మన సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

**నాగర్‌కర్నూల్ : ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**
యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని మన సేవా సమితి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్,కార్యదర్శి సైదులు పిలుపునిచ్చారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం,నిరుపేదలకు చేయూతనందించడం,బాధితులకు భరోసా కల్పించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చన్నారు. మన సేవా సమితి 14వ,వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆర్.ఎమ్.ఓ డాక్టర్ రోహిత్ కుమార్ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో యువత బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ రోహిత్,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి,రియాజ్,సూపర్వైజర్ నాగరాజు,మహేష్,శివశంకర్,రాజశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జూపల్లి జన్మదిన వేడుకలు.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పర్యాటక సాంస్కృతిక పునరావాస ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 71 పుట్టినరోజు వేడుకలను సోమవారం రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. చౌరస్తాలో కేకును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ మీసాల పర్వతమ్మ కటింగ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పేదవాళ్ల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తూముకుంట సర్పంచ్ రామన్ గౌడు వనపర్తి జిల్లా ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మదగని బాలపీ రు తూముకుంట ఉపసర్పంచ్ రాంబాబు మండల సీనియర్ నాయకులు చిన్నారెడ్డి రవీందర్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి డీలర్ బసరాజ్ గౌడు కావాలి మహేష్ వార్డ్ సభ్యులు మహేష్ తిరుపతయ్య నక్క విష్ణు గోపి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాకాల యశోదారెడ్డి సాహిత్యం.. తెలంగాణ యాసకు ప్రతిబింబం

## - 97వ జయంతి సందర్భంగా రెండు రోజుల రాష్ట్రస్థాయి సాహిత్య సదస్సు




**మహబూబ్‌నగర్ ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
తెలంగాణ మాండలిక భాషకు, పల్లె జీవన సంస్కృతికి పాకాల యశోదారెడ్డి సాహిత్యం అద్దం పడుతుందని అధ్యాపకులు బసవరాజప్ప పేర్కొన్నారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 97వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, పాలమూరు ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్రస్థాయి సమగ్ర సాహిత్య సదస్సు నిర్వహించారు.
మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 9, 10 తేదీల్లో జరిగిన ఈ సదస్సులో భాగంగా సోమవారం బసవరాజప్ప 'ఆచార్య పాకాల యశోదారెడ్డి కథలు--తెలంగాణ యాస వైశిష్ట్యం' అనే అంశంపై పత్రసమర్పణ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల యశోదారెడ్డి కథలు కేవలం కథనాలుగా కాకుండా అనుభవ జ్ఞానాన్ని, జీవితానుభూతిని పాఠకులకు అందించే సాహిత్య సంపదగా నిలిచాయని అన్నారు. తెలుగు భాషలోని సౌందర్యాన్ని, తెలంగాణ పల్లె జీవన విధానాన్ని ఆమె తన రచనల్లో సహజత్వంతో ప్రతిబింబించారని పేర్కొన్నారు.
ప్రత్యేకించి ఆమె కథల్లో కనిపించే తెలంగాణ యాస, స్థానిక పదప్రయోగాలు, సామెతలు, నుడికారాలు ఆ ప్రాంత ప్రజల జీవనశైలికి సజీవ ప్రతిబింబంగా నిలుస్తాయని వివరించారు. తెలంగాణ మాండలికానికి సాహిత్యంలో గౌరవాన్ని, ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంలో పాకాల యశోదారెడ్డి రచనలు విశిష్ట పాత్ర పోషించాయని తెలిపారు.పత్రసమర్పణ చేసిన బసవరాజప్పను నిర్వాహకులు ప్రశంసాపత్రం, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పాకాల యశోదారెడ్డి కుమార్తె ఆచార్య లక్ష్మీరెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజీ బాలాచారి, కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు, ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ డీన్ ఆచార్య పులికొండ సుబ్బాచారి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ, ప్రధాన కార్యదర్శి శాంతారెడ్డి, చుక్కాయిపల్లి శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రద, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్, సంపాదకులు వి. జయప్రకాష్ తదితర సాహితీవేత్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పరిరక్షణ నూతన కమిటీ ఎన్నిక

## -జిల్లా అధ్యక్షుడు బోడ వెంకటయ్య



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)**
తెలకపల్లి మండల కేంద్రంలో సోమవారం జిల్లా దివ్యాంగుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెల కపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లాఅధ్యక్షుడు,నారందాస్ శ్రీశైలం,కార్యదర్శి మొల్గర పరశురాములు ఓ ప్రకటనలో తెలిపారు.కమిటీ అధ్యక్షుడిగా బోడ వెంకటయ్య, ప్రధానకార్యదర్శిగా నాగనూలు శివరాం,కోశాధికారిగా గవ్వల సుదర్శన్,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు,గౌరవ అధ్యక్షుడిగా చెటమోని కాంతయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్యామ్,గణేష్,ఆంజనేయులు,శివప్రసాద్ గౌడ్,రవి,రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో యానమోని రామకృష్ణ,వడ్డేమాన్ రాజు,మంతటి కృష్ణ,శేఖర్,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

## - 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని పారా--3ను రద్దు చేయాలి: రాజ్యాంగ హక్కుల సాధన సమితి
## - ఆగస్టు 10ను 'బ్లాక్ డే'గా పాటిస్తూ ర్యాలీ, నిరసన





**మహబూబ్‌నగర్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి జిల్లా రాజ్యాంగ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం 'బ్లాక్ డే' నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తా నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.
కార్యక్రమానికి వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దళిత క్రైస్తవులకు సమానత్వం, సామాజిక న్యాయం, మత స్వేచ్ఛతో కూడిన రాజ్యాంగ హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా రాజ్యాంగ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ, 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. మతం ఆధారంగా సామాజిక హక్కుల్లో వివక్ష లేకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడికి సమానంగా వర్తించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కల్వరి ఎంబీ చర్చి చైర్మన్ రెవ. ఎస్. వరప్రసాద్ మాట్లాడుతూ ఎఫ్ సి ఆర్ ఏ విషయంలో జరుగుతున్న చర్యలను పునఃపరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చర్చిలు, పాస్టర్లు, క్రైస్తవ సంస్థలపై అనవసరమైన ఆంక్షలు, దాడులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.నిరసన కార్యక్రమంలో పాస్టర్లు రెవ. ఎస్. వరప్రసాద్, కృపావరం, ఎం.ఆర్. సుందర్ పాల్, జైపాల్, పరంజ్యోతి, గట్టు డేవిడ్, ప్రేమ్ రాజు, డేనియల్, మరియన్ తదితరులతో పాటు క్రైస్తవ నాయకులు అబ్రహం, ఇమ్మానుయేల్ రాజ్, ఆడమ్స్ (అడ్వకేట్), ఆర్. జయరాజు ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు ఏ. తిమప్ప, ఎం. కుర్మయ్య (కేవీపీఎస్), ఆర్‌హెచ్‌ఎస్‌ఎస్ నాయకులు ఆడాకుల జగన్, రామలింగం, దాసరి సుందర్, చిన్నరాజు, ఆనంద్, సౌలు రాజు తదితరులు పాల్గొన్నారు.
ప్రధాన డిమాండ్లు
- 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని పారా--3ను రద్దు చేయాలి.
- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి.
- దళిత క్రైస్తవులకు రాజ్యాంగ హక్కులు సమానంగా కల్పించాలి.
- చర్చిలు, పాస్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.
- ఎఫ్ సి ఆర్ ఏ పై అనవసరమైన ఆంక్షలను తొలగించాలి.
- మత స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వాన్ని పరిరక్షించాలి.

# తైక్వాండో వరల్డ్ రికార్డు అవార్డు అందుకున్న లయన్ తెప్ప శ్రీనివాస్

## -అభినందించిన క్లబ్ సభ్యులు

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)**
తైక్వాండో ఆసోసియేషన్ నాగర్ కర్నూల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్. తెప్ప శ్రీనివాస్ గిన్నిస్ వరల్డ్ రికార్డు అవార్డు అందుకున్నారు.ఆదివారం హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జే.ఆర్ ఇంటర్ నేషనల్ తైక్వాండో అకాడమీ మరియు సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 533 తై క్వాండో విద్యార్థులతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెమ్ట్ ఈవెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధినేత స్వప్నిల్ టీం పర్యవేక్షణలో 533 తైక్వాండో విద్యార్థులతో వన్ అవర్ (ఒకగంట)లో ఒకేసారి పంచులు,కిక్కులు,బ్లాక్స్ మరియు పుంసే టార్గెట్ ఇచ్చారు.ఇచ్చిన టార్గెట్ ను లయన్ తెప్ప శ్రీనివాస్ గంటలో పూర్తి చేసి ఉత్తమ ప్రతిభ కనప ర్చి రికార్డు నెలకొల్పినందుకు జె.అర్ ఇంటర్నేశ్నల్ తైక్వాండో అకాడమీ అధినేత మాస్టర్ గజేంద్ర కు మార్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్




ప్రశంసాపత్రంతో సత్కరించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యులు,తైక్వాండో డిస్ట్రిక్ట్ సెక్రటరీ రవికుమార్,ట్రెజరర్ స్వాతి,తైక్వాండో మాస్టర్స్ స్టూడెంట్స్ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడిగా బాబు నాయుడు ఏకగ్రీవ ఎన్నిక



**గద్వాల ఆగస్టు 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా శ్రీ శారద విద్యాసంస్థల అధినేత బాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యామందిర్ ప్రైవేట్ స్కూల్ వ్యవస్థాపకుల సమావేశం నిర్వహించగా,ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది.ఇందులో బాబు నాయుడిని ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు బాబు నాయుడికి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నాయకత్వంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి,విద్యారంగ పురోగతికి మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి విద్యారంగానికి సేవలందించాలని కోరారు.

# వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు యు. రమేష్ కుమార్‌కు ఘన సన్మానం

ప్రజాజ్యోతి: వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన యు. రమేష్ కుమార్ను బీజేపీ రాష్ట్ర నాయకులు డా. వెన్న ఈశ్వరప్ప ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు యు. రమేష్ కుమార్‌ను డా. వెన్న ఈశ్వరప్ప శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రాబోయే రోజుల్లో వికారాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు అంతర్గత విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా పనిచేస్తూ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల తరపున పోరాటాలు ఉధృతం చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి



పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ బీజేపీని జిల్లాలో మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ గిర్మని శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, శంకర్ నాయక్, బీజేపీ నాయకులు మారుతి కిరణ్, శివరాజు తదితరులతో పాటు వికారాబాద్, పరిగి, తాండూర్ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్.బి చర్చ్ ఆవరణలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో హరితహారం




**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 10 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్.బి చర్చ్ ఆవరణలో ఆదివారం మహిళల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంబి చర్చ్ పాస్టర్ రెవరెండ్ రవికుమార్,సంఘ పెద్దలు దీచీ.ఏలియా,పీ.సంపత్ కుమార్,శ్రీకర్ బాబు,విజయ్ కుమార్, లక్ష్మయ్య,కమలమ్మ,లలితమ్మ,సండే స్కూల్ సూపరింటెండెంట్ సునీత తదితరులు పాల్గొని వివిధ రకాల పూల మొక్కలు,పండ్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చర్చ్ మహిళా కమిటీ చైర్మన్ హుల్దా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూపర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యత అని మొక్కలు నాటి భావితరాలకు మంచి వాతా వరణాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటే కార్యక్రమానికి సహకరించిన చర్చి యూత్
సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మిత్రుడు దూరమైన... కుటుంబానికి మేమున్నామంటూ.

## చిన్ననాటి స్నేహం... కష్టకాలంలో ఆర్థిక భరోసా. స్నేహానికి చిరునామగా... ఆపదలోమిత్రులుకుటుంబానికి అండగాపూర్వవిద్యార్థులు.

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**
చిన్ననాటి స్నేహం.. ఒకే తరగతి గదిలో చదువుకున్న అనుబంధం.. కాలం గడిచినా చెదరని ఆత్మీయత.. ఆపద సమయంలో ఆ స్నేహబంధం మరోసారి వెలుగుచూసింది. తమతో కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పూర్వ విద్యార్థులంతా ఒక్కటై మానవత్వాన్ని చాటుకున్నారు. నారాయణపేట జిల్లాలోని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామానికి చెందిన జీడి ప్రకాష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ప్రకాష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు సోమవారం జాజాపూర్ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రకాష్‌తో తమకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు.. కష్టాల్లోనూ తోడుగా నిలవడమేనని పూర్వ విద్యార్థులు తమ చర్య ద్వారా చాటిచెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.



# ఐ టి డి ఏ కార్యాలయంలో సిబ్బంది కొరత

## -నామమాత్రంగా ఐ.టి.డి.ఏ కార్యాలయం

నాగర్ కర్నూల్ : ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)
నల్లమల అటవీ ప్రాంతంలో నివసించే చెంచుల సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది కొరతతో నామమా త్రంగా మారిందని చెంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతకాలంగా ప్రాజెక్ట్ అధికారి లేకపోడంతో సీనియర్ అసిస్టెంట్ జాఫర్ ను మేనేజర్ కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పూర్తిస్థా యి అధికారిని నియమించి చెంచు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని చెంచులు కోరుతున్నారు.

